ఆకాశవాణి హైదరాబాద్

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 01.10.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జమైకా ప్రధానమంత్రి డాక్టర్ అండ్రూ హోల్నెస్ ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు.
2. దేశంలో ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను మరింత విస్తృతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
3. నేపాల్ లో వరదముంపు ప్రాంతాల్లో మృతుల సంఖ్య 209కి పెరిగింది. 29 మంది కనిపించకుండా పోయారు. 142 మంది గాయపడ్డారు.
4. కాన్పూర్ లో భారత్ – బంగ్లాదేశ్ ల మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ లో బంగ్లాదేశ్ తమ రెండో ఇన్నింగ్స్ ను ఈ ఉదయం తిరిగి ప్రారంభిస్తుంది.

-------------------------------------

**JAMAICA PM-VISIT:**

జమైకా ప్రధానమంత్రి డాక్టర్ అండ్రూ హోల్నెస్ ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా పలు అవగాహన పత్రాలపై సంతకాలు జరుగుతాయి. జమైకా ప్రధానమంత్రి రాష్ట్రపతిని, ఉపరాష్ట్రపతి ని కలుసుకుంటారు. తన నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆయన దేశంలో ఇతర ప్రముఖులను కలుసుకుంటారు. వాణిజ్య పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశం అవుతారు. రేపు డా.ఆండ్రూ హోల్ నెస్ వారణాసి సందర్శిస్తారు. కాగా.. భారత్- జమైకా మధ్య బలమైన చారిత్రక, సంస్కృతిక సంబంధాలు

ఉన్నాయి. ఈ పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య ఆర్థిక సహకారం బలోపేతమైతుంది. కీలకమైన రంగాలలో సహకారం మరింత పెరుగుతుంది. 2019లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన ఒక మిలియన్ అమెరికా డాలర్ల గ్రాంట్ తో జమైకాలోని కిట్ సన్ పట్టణంలో గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టు అమలవుతోంది. జమైకాలో సుస్థిరమైన వృద్ధి సాధన కోసం మన దేశం కట్టుబడి ఉందని చెప్పడానికి ఈ కార్యక్రమం ఒక ఉదాహరణ కాగా.. ఇరు దేశాల మధ్య వాణిజ్య పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఇరుదేశాల మధ్య ద్వైపాక్ష వాణిజ్యం 66 మిలియన్ అమెరికా డాలర్లను అధిగమించింది.

**NSD**

## PRESIDENT - CONVOCATION

దేశంలో ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను మరింత విస్తృతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆయుష్మాన్ భారత్-ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన అమలు వల్ల మహిళలకు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అపారంగా పెరిగాయని అన్నారు. నిన్న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రి ఏర్పాటు చేసిన - అటల్ బిహారీ వాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 10వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ప్రసంగించారు. పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ కోసం ప్రభుత్వం గత పదేళ్లలో చేసిన పనులను ప్రస్తావిస్తూ ముర్ము - వైద్య కళాశాలల సంఖ్య బాగా పెరిగిందని, MBBS , PG సీట్ల సంఖ్య కూడా రెట్టింపు అయిందని అన్నారు. కొత్తగా నిర్మించిన ఎయిమ్స్ శాఖల్లో ఎంబిబిఎస్ కోర్సులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా రాబోయే సంవత్సరాల్లో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ , సదుపాయాలు పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తాయన్న విశ్వాసం వ్యక్తం చేశారు. వైద్యుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన దురదృష్టకర సంఘటనను ప్రస్తావిస్తూ - రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు అన్ని విధాలా కృషి చేస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని అన్నారు. ఏ వైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వైద్యులు , ఆసుపత్రి సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తించవద్దని ప్రజల కు విజ్ఞప్తి చేశారు . ఈ సందర్భంగా కేంద్ర

ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కూడా ప్రసంగించారు.

**NSD**

**J&K - POLL ARRANGEMENT:**

జమ్ము కాశ్మీర్ శాసనసభ మూడవ విడత ఎన్నికలు కొద్ది సేపటి క్రితం ప్రారంభమయ్యాయి. 40 శాసనసభ నియోజకవర్గాల్లో చివరి దఫా పోలింగ్ ఈ ఉదయం ప్రారంభమైంది. ఈ నలభై స్థానాలకు గాను 24 స్థానాలు జమ్ములోనూ, 16 ఉత్తర కాశ్మీర్లోను ఉన్నాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతల్లో జరుగుతున్నాయి. మొదటి విడతలో 61 శాతం పోలింగ్ నమోదు కాగా, రెండో విడతలో 56 శాతం పోలింగ్ నమోదయింది. హర్యానా ఎన్నికలతో కలిసి అక్టోబర్ 8వ తేదీన ఒకే సారి ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

**NSD**

## NEPAL FLOOD

నేపాల్ లో వరదముంపు ప్రాంతాల్లో మృతుల సంఖ్య 209కి పెరిగిందని 29 మంది కనిపించకుండా పోయారని 142 మంది గాయపడ్డారని ఆదేశ హోం శాఖ తెలియజేసింది. సైన్యం, పోలీసులు కలిసి 4500కు పైగా ప్రజలను కాపాడారు. సహాయ రక్షణ పనుల్లో 425 మందిని కాపాడారు. రోడ్లు తెగిపోయి వంతెనలు దెబ్బతినడం వల్ల మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం జరిగింది. ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం జరిగింది. జీవనోపాధి, వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నేపాల్ రాజధానికి దారితీసే రోడ్లను పునరుద్దరించేందుకు ప్రభుత్వ శాఖలు కృషి చేస్తున్నాయి. మక్వాన్ పూర్ లో కొండచరియలు విరిగిపడి బైన్ సే – భిం పెడీ రోడ్డుపై అడ్డంకి ఏర్పడింది. పృథ్వీ జాతీయ రహదారిపై రాకపోకలను పునరుద్ధరించారు. ఈ రహదారిపై 1700 వాహనాలు రాజధాని ఖట్మండ్ లోకి ప్రవేశించాయి. సహాయరక్షణా పనుల్లో నేపాల్ ఆర్మీ అనేక రకాలుగా సహాయపడుతోంది.

**NSD**

**GROUND INCURSION- LEBANON**

లెబనాన్ లో భూతల సైనిక చర్యకు ఇజ్రాయెల్ సంసిద్ధమవుతున్నట్లు వార్తల బట్టి తెలుస్తోంది. గత రెండు వారాలుగా వైమానిక దాడులు జరిపిన ఇజ్రాయెల్ పేరుమోసిన హెజ్ బుల్లా తీవ్రవాద సంస్థ అగ్రనేత హసన్ నజ్రల్లాను హతమార్చిన సంగతి తెలిసిందే. కాగా.. హెజ్ బుల్లా నేత హసన్ ను మట్టుబెట్టిన ఇజ్రాయెల్ భూతల సైనిక చర్యకు సిద్ధం కావచ్చని ఇజ్రాయెల్ – లెబనాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతను బట్టి తెలుస్తోంది. హెజ్ బుల్లా తీవ్రవాద సంస్థ రాకెట్ దాడులకు బయపడి పారిపోయిన ఇజ్రాయెల్ పౌరులు తిరిగి స్వస్థలాలు చేరుకునేందుకు ఆ దేశ రక్షణ శాఖమంత్రి యోవ్ గాలెంట్ మద్దతు సూచించడంతో తదుపరి యుద్ధ చర్య అనివార్యమని తెలుస్తోంది. అయితే ఇజ్రాయెల్ లెబనాన్ సరిహద్దుల్లో పరిస్థితి పట్ల అంతర్జాతీయ ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. లెబనాన్ లో భూతల సైనిక చర్యకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యతిరేకత వ్యక్తం చేస్తూ ఇరుపక్షాల మధ్య కాల్పుల విరమణ జరగాలని పిలుపునిచ్చారు. అయితే ఇజ్రాయెల్ మాత్రం ఈ విజ్ఞప్తిని ఖాతరు చేయకుండా ముందుకెళ్తున్నట్టు తెలుస్తోందని మా దుబాయి ప్రతినిధి వినోద్ కుమార్ తెలియజేస్తున్నారు.

**NSD**

## PM-ISRAEL

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల పశ్చిమాసియా పరిణామాలపై ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమెన్ నెతన్యాహుతో మాట్లాడారు. తీవ్రవాదానికి ప్రపంచంలో చోటు లేదని నరేంద్రమోదీ ఒక ట్వీట్ చేశారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలను అరికట్టి నిర్బంధితులను సురక్షితంగా విడిపించే ప్రయత్నాలకు, సత్వరం శాంతి, సుస్థితల పునరుద్ధరణకు భారతదేశం కట్టుబడి ఉందని భారత ప్రధానమంత్రి ఆ ట్వీట్ లో పేర్కొన్నారు.

**NSD**

## ISRAEL-LEBANON

లెబనాన్ లో వైమానిక దాడులు జరిపామని ఇజ్రాయెల్ రక్షణ శాఖ తెలిపింది. హెజ్ బుల్లా తీవ్ర వాద సంస్థ ఆయుధాలు నిలవచేసి ఉంచిన భవనాలపై ఈ దాడులు చేసినట్లు ఆ శాఖ తెలియజేసింది. దక్షిణ లెబనాన్ లో హెజ్ బుల్లా ఉపయోగిస్తున్న సైనిక భవనాలపై కూడా వైమానిక దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు ఐడీఎఫ్ తెలిపింది. 24 గంటల్లోనే 100 మందికి పైగా చనిపోయారని , వందలాది మంది గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య శాఖ అధికారులు తెలియజేశారు. దక్షిణి లెబనాన్ లో జరిగిన ఇజ్రాయెల్ దాడుల్లో పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ లెబనాన్ నాయకుడు పతే షరీఫ్ అబు ఎల్ అమిన్, ఆయన కుటుంబ సభ్యులతో పాటు చనిపోయారని ఆ సంస్థ తెలియజేసింది.

**NSD**

**DSC**

తెలంగాణలో  2024-డిఎస్సీ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. 11 వేల 62 ఉపాధ్యాయుల భర్తీకి నిర్వహించిన ఈ పరీక్షలో 6 వేల 508  సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు, 2629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 727 లాంగ్వేజ్ పండిట్ పోస్టులు, 182 పిఇటి టీచర్లు, తదితర పోస్టులున్నాయి.  ఈ నెల 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామన్నారు. తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇచ్చి 65 రోజుల్లోనే నియామక ప్రక్రియను పూర్తి చేసిందన్నారు. రాష్ట్రంలో విద్య, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే ప్రణాళికలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

## CRICKET - TEST DAY 5

కాన్పూర్ లో భారత్  – బంగ్లాదేశ్ ల మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ లో బంగ్లాదేశ్ తమ రెండో ఇన్నింగ్స్ ను ఈ ఉదయం తిరిగి ప్రారంభిస్తుంది. నిన్న రెండు వికెట్ల నష్టానికి 26 పరుగులు సాధించిన జట్టులో మోమినల్ హక్, శాద్ మన్ ఇస్లాంలు క్రీజుల్లో ఉన్నారు. భారత్

జట్టులో అశ్విన్ రెండు వికెట్లు తీశారు. అంతకుముందు భారత్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్ లో 9 వికెట్ల నష్టానికి 285 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. 52 పరుగుల ఆధిక్యంలో ఉంది. భారత్ జట్టులో క్రీడాకారులు 50 పరుగులు, 100, 150, 200, 250 పరుగులు రికార్డులను నమోదు చేశారు. వర్షం కారణంగా రెండవ రోజు, మూడవ రోజు ఆట రద్దయిన సంగతి తెలిసిందే.

**NSD**

## INDONESIA - FAKE NEWS TASK FORCE

ఇండోనేషియాలో ఈ సంవత్సరం నవంబర్ లో జరిగే ప్రాంతీయ ఎన్నికల్లో నకిలీ వార్తలు, తప్పుడు సమాచారం ప్రచారం కాకుండా అరికట్టేందుకు ప్రభుత్వం ఒక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తుంది. ఇండోనేషియన్లు విస్తృతంగా ఉపయోగించే డిజిటల్ వేదికలతో ఈ టాస్క్ ఫోర్స్ సమన్వయంతో పనిచేస్తుంది. తప్పుడు సమాచారం, నకిలీ వార్తలు ప్రచారం కాకుండా నిరోధించడంలో డిజిటల్ వేదికలు చురుగ్గా పాల్గొనడానికి తాము ఒక అవకాశం కల్పిస్తున్నామని ప్రజా సమాచారం, కమ్యూనికేషన్ శాఖ డైరెక్టర్ జనరల్ ప్రభూ రివోలూసీ తెలిపారు. నవంబర్ 27వ తేదీన దేశవ్యాప్తంగా ప్రాంతీయ ఎన్నికలు జరుగుతాయి.

**NSD**

**BSNL:**

BSNL రెండు మూడు రోజుల్లో FIBER TO THE HOME - FTTH సేవలను సర్వత్ర పేరుతో హైదరాబాద్ లో ప్రారంభించనున్నట్లు సంస్థ CGM G రత్నకుమార్ చెప్పారు. అలాగే దేశీయ పరిజ్ఞానంతో అక్టోబరు నెలాఖరు నాటికి 4 G సేవలను అందించనున్నట్లు ఇప్పటికే ఈ విషయమై ప్రయోగాత్మకంగా పరిశీలించినట్లు CGM చెప్పారు. BSNL రజతోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్ సర్కిల్ CGM వేడుకలను లాంఛనంగా ప్రారంభిస్తూ బెలూన్ ను ఎగురవేశారు.

**--- MSL**

**KAH** **EP-I**

**30.09.2024**

**PM-ISRAEL**

Prime Minister Narendra Modi today spoke to Prime Minister of Israel Benjamin Netanyahu about recent developments in West Asia. In a tweet, the Prime Minister said, terrorism has no place in the world. He said it is crucial to prevent regional escalation and ensure the safe release of all hostages and India is committed to supporting efforts for an early restoration of peace and stability.

**<><><>**

**Bhupendra/0809**

**ANKIT** **DP-I** **30.09.2024**

**DAY JAMAICA PM-VISIT**

**Prime Minister of Jamaica Dr. Andrew Holness arrived in New Delhi this morning on a four day official visit to India. Union Minister of State for Finance Pankaj Chaudhary received him at the airport. This is the first visit of Mr Holness to India and also the first ever bilateral visit of a Prime Minister of Jamaica to India.**

Earlier, Prime Minister Narendra Modi and the Jamaican Prime Minister have met several times on the sidelines of multilateral meetings.

**During the visit, Dr Holness will hold delegation level talks with Prime Minister Modi tomorrow and call on the President and the Vice President.** The visit will also provide an opportunity to him to meet with other dignitaries and interact with trade and industry leaders. A number of MoUs are expected to be signed during the visit giving a fillip to bilateral cooperation.

India and Jamaica share strong historical and cultural linkages, reflected in their shared colonial past, values of democracy and freedom, and passion for cricket. This visit is expected to bolster bilateral relations, enhance economic cooperation, and solidify the longstanding bonds between Jamaica and India.

**<><>ANUPAM/SUPARNA/1000**

**PRESIDENT - CONVOCATION**

President Droupadi Murmu has said that the central government is continuously making efforts to expand healthcare facilities in the country. She said, due to the implementation of Ayushman Bharat-Pradhan Mantri Jan Arogya Yojana, the access of healthcare facilities to the women has increased immensely. The President was addressing the 10th Convocation Ceremony of Atal Bihari Vajpayee Institute of Medical Sciences Dr Ram Manohar Lohia Hospital organised at Bharat Mandapam in New Delhi today. Highlighting the works done by the government in the last ten years to build a robust healthcare system, President Droupadi Murmu said, the numbers of medical

colleges have increased exponentially and the numbers of MBBS and PG seats also doubled. She said, MBBS courses have started in most of the newly built AIIMS. President Droupadi Murmu also expressed confidence that due the steps taken by the government, quality healthcare facilities will be available at larger scale in the coming years. Pointing towards the unfortunate incident of misbehaviour with the Doctors, the President said, everyone should understand that the doctors take all efforts to save the life of the patients. He urged the people not to misbehave with Doctors and hospital staff, if any untoward incident happens. She said, any such incidents are condemnable.
Union Health Minister Jagat Prakash Nadda also addressed the gathering on the occasion.

**KAH: MEENU EP-II**

**30.09.2024**

**NEPAL FLOOD**

Nepal's Ministry of Home Affairs confirms that the death toll has increased to 209 people, 29 people are still missing and 142 people are injured. Nepal Army and Police have rescued more than 4500 people. Army has rescued 425 people during its rescue and relief operations.

There is severe damage to infrastructure as roads are broken and blocked,16 bridges are damaged and there is severe loss of personal properties of residents in flood-affected areas. People's livelihoods and businesses are adversely affected. The Department of Roads is trying to remove debris from blocked roads connecting to the federal capital of Nepal. The Bhainse-Bhimphedi road has been blocked due to a landslide in Makwanpur. Two-way traffic has resumed along the Prithvi Highway after clearing the landslide debris this morning. Works are also underway to

clear the landslides on other blocked roads. Over 1,700 vehicles have entered Kathmandu following the clearance of the Prithvi Highway which was blocked by a landslide at Jhyaplekhola in Dahding.

Passengers stranded along the BP Highway in Kavrepalanchowk due to flooding from the Roshi River are expected to be rescued soon. A Nepali Army team has been deployed to assist with the rescue operations using ropes and aerial support.

**<><><>**

**Sweta Singh/Kathmandu/MAIL/1948HRS.**

**PARAS::DIVYA** **MP-II**

**01.10.2024**

**GROUND INCURSION- LEBANON**

Israel appears to be on the brink of launching a ground offensive into Lebanon. This development follows two weeks of intensive airstrikes and the high-profile assassination of Hezbollah leader Hassan Nasrallah. More from our West Asia correspondent:

V/C **Vinod Kumar**

(***Tensions are escalating along the Israel-Lebanon border as indications grow that Israel may be preparing for a ground incursion into Lebanon. This development comes just days after***

***Israel's assassination of Hezbollah leader Hassan Nasrallah, marking a significant escalation in the conflict.***

***Israeli Defence Minister Yoav Gallant has hinted at an imminent next phase of the war, promising to use all available means to support the return of Israeli citizens who fled Hezbollah rockets. Meanwhile, reports suggest that Israeli forces are already positioning for a potential ground operation.***

***The situation has raised international concern, with US President Joe Biden expressing opposition to Israeli ground operations in Lebanon and calling for a ceasefire. However, Israel appears determined to proceed, with sources indicating the operation may focus on border security. This is Vinod Kumar, Akashvani News, Dubai)***

Hezbollah, for its part, claims readiness for a ground engagement. The group's deputy leader, Naim Qassem, made this statement in his first public speech since Nasrallah's assassination.

The ongoing conflict has already taken a heavy toll on Lebanon. Israeli airstrikes have continued, resulting in significant civilian casualties and displacement. The Lebanese government reports that about 1,000 civilians have been killed and one million forced to flee their homes.

The assassination of Nasrallah and other Hezbollah commanders represents a major blow to the organization, which has been engaged in border skirmishes with Israel since Hamas' October 7 attack. As the situation continues to evolve, the international community watches closely, concerned about the potential for further escalation in this volatile region.

**--Vinod Kumar/Dubai/Mail/0342 HRS.**

**KAH** **EP-II**
**30-09-2024**

**ISRAEL-LEBANON**

The Israeli military has said that it carried out air strikes in Lebanon. The Israel Defense Forces stated that the strikes targeted dozens of rocket launchers and buildings used by Hezbollah to store weapons. The IDF also said it targeted military buildings used by Hezbollah in various parts of southern Lebanon. According to Lebanese health officials, over 100 people have been killed, and hundreds have been injured over a 24-hour period.

In a related development, the Palestinian militant group Hamas announced that Fateh Sherif Abu el-Amin, the group's leader in Lebanon, was killed along with some family members in an Israeli air strike in southern Lebanon. The Popular Front for the Liberation of Palestine also reported that three of its leaders were killed in a strike on Beirut's Kola

district. The PFLP is a left-wing Palestinian armed group.

**<><><>**

**NET/GK/1935 HRS**

**DSC:** Chief Minister Revanth Reddy today released the results of the DSC-2024, which seeks to fill 11,062 vacant teacher posts in State. The teacher posts includes filling of 6,508 Secondary Grade Teacher (SGT) posts, 2,629 School Assistant positions, 727 Language Pandit posts, 182 Physical Education Teacher (PET) roles and additional SGT posts. Speaking on the occasion, the Chief Minister announced that the results have been declared on a 1:3 ratio basis. He said appointment letters to be handover to candidates at LB Stadium on October 9. He said his government has prioritised education and completed the recruitment process within 65 days from notification to result announcement. He added that the recruitment of government jobs will be a continuous process, with vacancies filled as per the job calendar. Reddy also unveiled plans to improve the state’s educational infrastructure, announcing the establishment of "Young India Integrated Residential Schools" across 100 constituencies, with an estimated expenditure of 12,500 crore rupees. Each school will be built with an investment of 100-125 crore rupees. As a pilot project, these schools will be initially set up in Kodangal and Madhira, he added. MIDDAY 16

**TRIPTI** **MP-II**

**30.09.202**

**CRICKET - TEST DAY 5**

In Cricket, Bangladesh will resume their second innings at the overnight score of 26 for 2 against India on the last day of the Kanpur test this morning. Mominul Haque and Shadman Islam were at the crease when stumps were drawn yesterday. For India, Ashwin claimed both the wickets.

Earlier, on day four, the hosts declared their first innings at 285 for 9 taking a lead of 52 runs. The Indian side registered the fastest 50, 100, 150, 200, and 250 runs in the history of Test cricket. Yashasvi Jaiswal scored a 31-ball fifty, the fastest by an Indian opener, while KL Rahul scored a quick 68 off 43 balls. Bangladesh were bundled out for 233 runs in their first innings. India's leading pace bowler Jasprit Bumrah clinched 3 wicket. For Bangladesh, Mominul Haque scored highest 107 runs.

No ball could be bowled on the second third day of the final test due to rain and wet outfield.

Bangladesh trail the 1-0 in the two-match series after having lost the first Test to the hosts in Chennai.

<><><>

**SUDHIR/0550**

**PARAS** **NP-II**
**30.09.2024**

**INDONESIA - FAKE NEWS TASK FORCE**

Indonesia is set to establish an anti-hoax task force to combat fake news and misinformation online during the 2024 regional elections to be held in November. This task force will collaborate with digital platforms widely used by Indonesians.

Director General of Public Information and Communication Prabu Revolusi said, they are providing opportunities for digital platforms to actively participate in preventing the spread of false information related to the elections.

The 2024 Regional Elections are scheduled to be held simultaneously across Indonesia on November 27.

**<><><>**

**SSB/IANS/0010**